ప్రజాశక్తి
మంగళవారం 18 నవంబర్ 2025
5
విజయనగరం

సివిల్ సర్వీసు ఉద్యోగాలకు ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, బిసి స్టడీ సర్కిల్ విజయవాడ వారి ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి సంక్షేమ శాఖ అధికారి జె.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల బిసి, ఎస్‌సి, ఎస్‌టి నిరుద్యోగ అభ్యర్థులు ఈనెల 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ టెస్ట్ డిసెంబర్ 5వ తేదీన నిర్వహిస్తారని,అర్హత పొందిన వారికి డిసెంబర్ 10 నుంచి విజయవాడ నగరం గొల్లపూడిలోని బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు 2 ఫోటోలు, విద్య, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డ్ జత పరిచి ఈనెల 25 లోగా దరఖాస్తులను విజయనగరం కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. వివరాలకు సెల్ 9603557333, 9866886844 నంబరును సంప్రదించాలని కోరారు.

మింగ మెతుకు లేదంటే మీసానికి శంపంగి నూనె రాస్తానన్నాడట వెనుకటి ఓ వ్యక్తి. అచ్చంగా అలాగే ఉంది మన జిల్లాలోని రోడ్ల అభివృద్ధిపై ఎంపీ, ఎమ్మెల్యేల ప్రచారం తీరు. గుంతలు పూడ్చడం, మరమ్మతు పనులు చేపట్టడం వంటివి చేయాలని ప్రజలు నెత్తీనోరూ కొట్టుకుంటుంటే రహదారులను ఏకంగా నేషనల్ హైవేలుగా మార్చేస్తామంటూ ప్రగల్భాలాలు పలుకుతున్నారు. అవి ఆచరణలో అమలు నోచుకోకపోవడంతో విస్తుపోతున్నారు. జిల్లాలో చాలారోడ్లు గతుకుల మయంగాను, అత్యంత ఇరుకుమయంగాను మారిపోయాయి. ముఖ్యంగా చీపురుపల్లి - రాజాం - పాలకొండ రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. వీటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు ఏకంగా జాతీయ రహదారులుగా మార్చేస్తామంటూ ప్రచారం చేస్తున్నారు. వీరి హామీల మాట అటుంచితే జిల్లాలోని పలు రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

దుమ్ములేస్తున్న రాజాం పట్టణంలోని రోడ్డు

- ప్రమాదకరంగా చీపురుపల్లి - రాజాం - పాలకొండ రహదారి
- వీటినే జాతీయ రహదారులుగా మార్చేస్తామని ఎమ్‌పి, ఎమ్మెల్యేల ప్రచారం
- గతుకుల మయంగా మరిన్ని రోడ్లు

రహదారుల అభివృద్ధి ప్రతిపాదనలకే పరిమితం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం నుంచి చీపురుపల్లి - రాజాం, పాలకొండ రహదారి గడిచిన ఎన్నికలకు ముందే అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై గతుకులు, దూళిదుమ్ము కూడా దిగమింగిన టిడిపి నాయకులు, చివరకు సిఎం చంద్రబాబు ఈ సమస్యను ఎన్నికలతో ముడిపెట్టిన సంగతి తెలిసిందే. తమను గెలిపిస్తే రహదారి అద్దంబిల్లలా చేసేస్తామని హామీలు గుప్పించారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రోడ్డు ఇలా తయారైపోయిందని కూడా విమర్శలు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు. ఆర్అండ్‌బి అధికారులు ఈ రహదారి మరమ్మతులకు సుమారు 14.71కిలోమీటర్ల పరిధి రహదారికి రూ.6కోట్లు అవసరం కానున్నట్లు ప్రతిపాదనలు పంపినప్పటికీ ప్రభుత్వం నుంచి ఇప్పటికీ ఉలుకు పలుకూ లేదని సమచారం. ఫలితంగా రహదారిలో ప్రాయాణించే వారంతా ఒళ్ళు నొప్పులతోపాటు శ్వాసకోస సంబంధిత వ్యాధులకు గురైతున్నారు. చిలకపాలెం నుంచి రామభద్రపురం, బొబ్బిలి, పార్వతీపురం మీదుగా వెళ్లే రాయగడ రహదారి కూడా గతుకుల మయంగా మారింది. ఈ రహదారిలో 19కిలోమీటర్ల పరిధిలో అభివృద్ధి చేసేందుకు రూ.4కోట్లు అవసరం కానున్నట్లు అధికారుల ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రజలు అవస్థలు పడుతునే ఉన్నారు. ఈ రెండు రహదారులనూ ఏకంగా జాతీయ రహదారులుగా మారుస్తామంటూ అవకాశం కుదిరిన ప్రతిసారీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బొబ్బిలి, రాజాం ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోవడం గమనార్హం. బొబ్బిలి - తెర్లాం రోడ్డులో 4.6 కిలోమీటర్ల పరిధికి రూ.4 కోట్లు, గరివిడి - గర్భాం మధ్య 8.23కిలోమీటర్ల పరిధికి రూ.3కోట్లు, విజయనగరం నుంచి చింతపల్లి వెళ్లే రహదారిలో 15.95 కిలో మీటర్ల పరిధికి రూ.3.90కోట్లు, విజయనగరం నుంచి చిన్నాపురం రహదారిలో 8.4కిలోమీటర్ల దారి అభివృద్ధికి రూ.1.50కోట్లు, రాజాం నుంచి రణస్థలం వరకు 10కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి రూ.4కోట్లుతో ప్రతిపాదనలు ఉన్నాయి. భీమసింగి నుంచి కొత్తవలస రహదారిలో 3.5కిలో మీటర్ల పరిధి దారికి రూ.22లక్షలు చొప్పున నిధులు అవసరం కానున్నాయి. ఇవన్నీ రాష్ట్ర రహదారులే. వీటి అభివృద్ధికి రూ.26.62కోట్ల మేర అవసరం. ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే ఈ రోడ్ల అభివృద్ధికి నిధులు రప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని జనం కోరుతున్నారు.

గోతులమయమైన రాజాం - చీపురుపల్లి రహదారి

రహదారిపై గుంతలు

నత్తనడకన మరికొన్ని రోడ్ల అభివృద్ధి పనులు

కొన్ని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనప్పటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. విజయ నగరం నుంచి భూపాలపురం 7కిలో మీటర్ల మేర రోడ్డు అభివృద్ధికి రూ.1.75కోట్లు మంజూరయ్యాయి. పినపెంకి నుంచి ఆకులకట్ట వరకు 8.25 కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.2.90కోట్లు, విజయనగరంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి బాలజీ జంక్షన్ వరకు 4.5కిలో మీటర్ల మేర పనులకు రూ.3కోట్లు, 42వ జాతీయ రహదారి నుంచి కొంపంగి, జక్కువ మీదుగా పోరాం గ్రామానికి వెళ్లే రహదారిలో సుమారు 3.4కిలో మీటర్ల దారి అభివృద్ధికి రూ.1.80కోట్లు, కైలాం నుంచి జయితి, ఇప్పలవలస మీదుగా కొండలింగాల వలస వరకు ఉన్నదారిలో 6కిలోమీటర్ల మేర పనికి రూ.1.20కోట్లు, కొత్తవలస నుంచి కె.కోటపాడు మీదుగా సబ్బవరం రహదారి 13.4కిలోమీటర్ల అభివృద్ధికి రూ.3.20కోట్లు చొప్పున నిధులు మంజూరయ్యాయి. కానీ, ఈ పనులు చురుకుగా ముందుకు సాగడం లేదు. దీనిపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాల్సి వుంది.

స్టీల్‌ప్లాంట్‌కు భూములిచ్చేది లేదు

కలెక్టరేట్ వద్ద పలు గ్రామాల ప్రజలు ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గుర్ల మండలంలో నిర్మించనున్న స్టీల్‌ప్లాంట్‌కు భూములిచ్చేది లేదని బెల్లానపేట, దమరసింగి, కెల్ల, వల్లాపురం, మాన్యపురిపేట గ్రామస్తులు సోమవారం ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. తమ గ్రామాల పరిధిలో సూపర్ స్మెల్టెర్స్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుకు 1,085 ఎకరాలు, టౌన్ షిప్ కు 97.04 ఎకరాలు, రైల్వే సైడింగ్‌కు 53.35ఎకరాలు మొత్తం 1235.39 ఎకరాలు భూమిని తీసుకోవటానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పత్రికల్లో ప్రచురితమై ఉదన్నారు. ఈ పిడుగులాంటి వార్తను చూసి భయభ్రాంతులకు గురయ్యామని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో వందలాది సన్న, చిన్న, మధ్యతరగతి, పేదరైతులు, వృత్తిదారులు, దళితులు, వ్యవసాయకార్మికులు జీవిస్తున్నారని తెలిపారు. చుట్టూ ఉన్న కొండ ఆధారంగా పశువులు, గొర్రెలు, మేకలు పెంపకంతో వృత్తిదారులు జీవనం సాగిస్తున్నారన్నారు. భూములు తీసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయంతో తమ జీవితాలు చెల్లాచెదురుగా అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో భూములు ఇచ్చేందుకు అంగీకరించబోమని తెలిపారు. ధర్నాకు ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ, గ్రామస్తులు ఎం.రామకృష్ణరాజు, ఎం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'డాక్యుమెంటేషన్ ఆఫ్ ట్రైబల్ నాలెడ్జ్'పై

సిటియులో వర్క్‌షాప్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బిర్సాముండా జయంతి సందర్భంగా 'డాక్యుమెంటేషన్ ఆఫ్ ట్రైబల్ నాలెడ్జ్' అనే అంశంపై కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమంలో గిరిజన అధ్యయన విభాగం అధిపతి డాక్టర్ అనిరుధ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన పరిశోధన, ప్రజాకేంద్రిత ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ అంషుమాన్ బెహెరా మాట్లాడారు. కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, ప్రధాన అతిథి ప్రొఫెసర్ అంషుమాన్ బెహెరా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, డీన్ ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు ప్రారంభించారు. అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ అనిరుధ్ కుమార్

ఫిర్యాదుదారులకు న్యాయం : ఎస్‌పి

ప్రజాశక్తి- కంటోన్మెంట్

ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఎస్‌పి ఎ.ఆర్.ఆమోదర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు విచ్చేసిన ఒక వృద్ధునితో ఎస్‌పి ఆప్యాయంగా మాట్లాడి, కుశల ప్రశ్నలు వేసి, అతడి ఆరోగ్య స్థితి, జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా 29 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్‌బి ఎస్ఐలు రాజేష్, ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీ అందించేందుకు వచ్చిన వృక్తితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

ప్రజాశక్తి- మెరకముడిదాం

గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 27 గ్రామాల్లో కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే సోమవారం నుంచి ఈ నెలాఖరు వరకూ నిర్వహిస్తామని వైద్యాధికారి డాక్టర్ అనిల్ రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్ళి మొత్తం కుటుంబ సభ్యులు అందరికి చర్మంపైన ఎక్కడ స్పర్శలేని మచ్చలు ఉన్నాయో తనిఖీ చేస్తారన్నారు. ఒకవేళ స్పర్శలేని మచ్చలు ఉన్నట్లయితే వారిని అనుమానితులుగా గుర్తించి వారిని మెడికల్ ఆఫీసర్ నిర్ధారణ తర్వాత వారికి చికిత్స అందిస్తామన్నారు. ఈ సర్వే ప్రక్రియ ఆశా వర్కర్లు చేస్తారని, ఏఎన్ఎంలు సర్వేకి సూపర్‌వైజ్ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయకుమార్, ఎంపిహెచ్ఈఒ ఎ.మురళీకృష్ణ, ఎన్‌వి రాధాబాయ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

త్వరితగతిన వినతుల పరిష్కారం

కలెక్టర్ రామసుందర్‌రెడ్డి • పిజిఆర్ఎస్‌కు 230 అర్జీలు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఎం.రామసుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను విన్నారు. ఫిర్యాదుల నుండి 230 వినతులు స్వీకరించి, వినతులపై తగు పరిష్కారం, చర్యలు చేపట్టాలని సంబంధింత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యు శాఖకు సంబంధించి 92 వినతులు, డిఆర్‌డిఎకు సంబంధించి 27 వినతులు, గ్రామ సచివాలయం శాఖకు సంబందించి 28 వినతులు, మున్సిపల్ శాఖ-15, విద్యాశాఖ 12, పంచాయతీశాఖ 10, విద్యుత్ శాఖ 5, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-3, హౌసింగు-2, ఇతర శాఖ నుండి 36 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు.

ఈ నెల 30లోగా గృహాల సర్వే

గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను సర్వేచేసి అర్హత ఉన్న వారి వివరాలను యాప్‌లో ఎంపిడిఒ నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలక్టరు ఆదేశించారు. నవంబర్ 30 వరకు ప్రభుత్వం సర్వే కోసం సమయం ఇచ్చిందని, లబ్ధిదారుల సర్వే పూర్తిచేసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఎస్.శ్రీనివాసమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు డి.వెంకటేశ్వర రావు, మురళి, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, బి.శాంతి, కళావతి , సర్వేశాఖ ఎడి ఆర్.విజయకుమార్, సిపిఒ బాలజి, డిఇఒ మాణిక్యం నాయుడు, మార్క్‌ఫెడ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఒ జీవనరాణి, కమిషనర్ నల్లనయ్య, ఐసిడిఎస్ పీడీ విమలారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ఆడిట్ కచ్చితంగా జరగాలి

అర్జీదారు సమస్యను పూర్తిగా అర్థం చేసుకోవాలని, వారు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి తెలిపారు. పిజిఆర్ఎస్ వినతుల పై కలెక్టర్ సమీక్షించారు. ప్రీ ఆడిట్‌లో ప్రవర్తనాపరమైన లోపాలు, పద్ధతిని అనుసరించే విధానంపై కలెక్టరేట్ కాల్ సెంటర్ నుండి ఆడిట్ టీమ్ అర్జీదారులతో మాట్లాడి ఫోన్ ద్వారా తెలుకుంటారని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు సచివాలయాల్లో ఉండటం లేదని దీనిపై తనిఖీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్ మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రామసుందర్‌రెడ్డి

రాకోడు విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలి

విజయనగరం కోట : రాకోడు రెవిన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతినిచ్చారు. అనంతరం రాంబాబు విలేకర్లతో మాట్లాడుతూ విజయనగరం మండలం రాకోడు గ్రామ రెవెన్యూ అధికారి రైతుల భూముల మ్యుటేషన్, రీ సర్వేలో సమస్యలు పరిష్కారానికి సెంటుకు రూ.వెయ్యి లంచం డిమాండ్ చేస్తున్నాడని అన్నారు. గ్రామంలో డబ్బుల వసూళ్లకు దళారిని పెట్టుకొని డబ్బులు ఇచ్చిన వారికే పని చేస్తూ ఇవ్వని వారి మ్యుటేషన్ రిజక్ట్ చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నాడని అన్నారు. ఏళ్ల తరబడి రైతులకు ముటేషన్లు అవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో రైతులు బండారుశ్రీను , అసిరెడ్డి అచ్చన్న, అసిరెడ్డి సింహాచలం, రామ్మూర్తి తదితర రైతులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు టెక్నికల్ అఫీషియల్‌గా ఆనంద్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

డిసెంబర్ ఒకటో తేదీ నుండి నాలుగో తేదీ వరకు రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరుగు ఖేలో ఇండియా యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలకు నెల్లిమర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి.ఆనంద్ కిషోర్ టెక్నికల్ అఫీషియల్ గా నియమితులయ్యారని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ ఎ. రాఘవేంద్ర ఆదేశాలు జారీ చేశారు. ఆనంద్‌కిషోర్‌కు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు పి.లీలాకృష్ణ, శ్రీకాంత్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - కంటోన్మెంట్

జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసు స్టేషనులో 2024లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు గంట్యాడ మండలం కొత్త వెలగాడకు చెందిన అడ్డూరి చంద్రరావు (54)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,500 జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ సోమవారం తీర్పు చెప్పారని ఎస్‌పి ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. కొత్త వెలగాడకు చెందిన చంద్రరావు గత ఏడాది మే 21న అదే గ్రామంలో వేసవి సెలవులకు తాత గారి ఇంటికి వచ్చిన 12ఏళ్ల బాలిక ను ఇంట్లో ఎవరూలేని సమయంలో లైంగిక అఘాయిత్యానికి పాల్పడి నట్లు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై మహిళా పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి డి.విశ్వనాధ్ కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అనంతరం డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు కేసు విచారణ చేపట్టారు. నేరారోపణలు రుజువు కావడంతో నిందితుడికి న్యాయమూర్తి శిక్ష విధించారు. పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం. ఖజానారావు వాదనలు వినిపించారు.

ఉత్సాహంగా లలిత సంగీత పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చిన్నారులకు లలిత సంగీత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు పాటలు పాడారు. విద్యార్థులంతా లలిత సంగీత పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి బి.లక్ష్మి అన్నారు. నిర్వహణకు బుర్ర శ్రీనివాసరావు, వోకల్ ఇన్స్ట్రక్టర్ జవహర్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎస్.కె భాషా, కార్యదర్శి బి.లక్ష్మి, సహాయ గ్రంథాలయ అధికారి జ్యోతి పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీలు

గాజులరేగ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎం.లక్ష్మణరావు ఆధ్వర్యాన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, నారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై వినతి

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని సామాజిక సమస్యల పరిష్కారం కోసం సామాజిక కార్యకర్త ఆర్.అప్పారావు.. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఎంపిడిఒ సిహెచ్.సూర్యనారాయణకు వినతి అందించారు. గతంలో పలుమార్లు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోలేదని, దీనిపై అధికారులు తప్పుడు నివేదికలు అందించారని తెలియజేస్తూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సిఎంకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, అదే లేఖను ఎంపిడిఒకు అందజేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

పిజిఆర్ఎస్‌లో వినతి అందిస్తున్న సామాజిక కార్యకర్త అప్పారావు

నూరు శాతం రికవరీ ఉండాలి

ప్రజాశక్తి -కొత్తవలస

రుణాల రికవరీ నూరు శాతం ఉండాలని డిఆర్‌డిఎ ఎపిడి డి.రత్నాకర్ తెలిపారు. వెలుగు కార్యాలయంలో గ్రామ సమాఖ్య అధ్యక్షులతో ఎంఎస్ అధ్యక్షులు కె.శ్రీదేవి అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.రత్నాకర్, సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ఎ.చిరంజీవి, జె.లక్ష్మునాయుడు, స్త్రీనిధి ఎజిఎం చిట్టిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో లైవ్ స్టాక్ డిపిఎం మూర్తి, ఎపిఎం వెంకటరమణ, సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.

ఏలూరి శ్రీనివాస్‌కు సన్మానం

విజయనగరంటౌన్ : హిందీ భాషాభివృద్ధిపై హిందీ మంచ్, హిందీ ప్రచార సభ హైదరాబాద్ సంయుక్తంగా సోమవారం విశాఖపట్నంలో సదస్సు నిర్వహించారు. హిందీ మంచ్ విజయనగరం జిల్లా శాఖ ప్రతినిధిగా ఈ సదస్సులో పాల్గొన్న హిందీ పండిట్ ఏలూరి శ్రీనివాస్‌ను సత్కరించారు. హిందీ ప్రచార సభ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి, హిందీ మంచ్ వ్యవస్థాపకులు కోనే శ్రీధర్, హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు సిఎల్ నాయుడు శ్రీనివాసరావును శాలువ కప్పి సత్కరించారు.

గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

జ్యూట్ యాజమాన్యం పిఎఫ్, ఈఎస్ఐ ప్రభుత్వ వాటా, రిటైర్డ్ కార్మికుల గ్రాడ్యూటీ బకాయిలు వెంటనే చెల్లించాలని జ్యూట్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక జ్యూట్ మిల్ వద్ద గేటు మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ జ్యూట్ యాజమాన్యం లాక్ అవుట్ తరువాత మిల్లు తిప్పి 8 మాసాలు గడుస్తున్నా పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు ప్రభుత్వ వాటా కట్టకపోవడం వల్ల రిటైర్ కార్మికులకు పింఛన్ సౌకర్యం, ఈఎస్ఐ సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 2016 నుంచి రిటైర్డ్ కార్మికులకు గ్రాడ్యూటీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో మిల్లు వద్ద నిరసన శిబిరం ఏర్పాటు చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్యూట్ కార్మికులు బి.సూర్యనారాయణ, కనకల వెంకట్రావు, ఎస్. అప్పారావు, పతివాడ సత్యం తదితరులు పాల్గొన్నారు.

20న జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయనగరం కోట

20న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పి.వహిదా అన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించేందుకు ఒయాసిస్ ఫెర్టిలిటీ , ఎటిసి టైర్స్, మెడిప్లస్ వంటి ప్రైవేట్ సంస్థలలో 195 ఉద్యోగ ఖాళీలకు ఎంఆర్ కాలేజ్(అటనమస్)లో ఈనెల 20న ఉదయం 9గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు employment.ap.gov.in లో నమోదు చేసుకోవాలని తెలిపారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లు, బయోడేటా, రెండు పాస్ సైజ్ ఫోటోలతో 20వ తేదీన హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8919179415 నెంబరు సంప్రదించాలని తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమ్మె విరమణ

ప్రజాశక్తి - గజపతినగరం

గజపతి నగరం, పురిటిపెంట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం ముగిసింది. నాలుగు రోజులుగా సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేస్తున్నారు. సోమవారం సాయంత్రం అధికారులు.. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి, కార్మికులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులకు ఒక నెల జీతాన్ని వెంటనే విడుదల చేశారు. రెండో నెల జీతాన్ని కూడా రెండు రోజుల్లోపు చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా దశల వారీగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ రావడంతో పంచాయతీ కార్మికులు సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపారు. తొలుత తమ సమస్యలపై గాంధీ విగ్రహానికి పంచాయతీ కార్మికులు వినతినిచ్చి నిరసన తెలిపారు.

గాంధీ విగ్రహానికి వినతి అందిస్తున్న సిఐటియు నాయకులు, పంచాయతీ కార్మికులు

ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

విజయనగరం టౌన్ : ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి పుర సేవలను మరింత విస్తృత పరచనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. సోమవారం కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వాటిని స్వీకరించిన కమిషనర్ పల్లి నల్లనయ్య ఫిర్యాదుల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు పాల్గొన్నారు.

కాలువల్లో పూడికలు తొలగింపు

విజయనగరం టౌన్ : చాలా కాలంగా కాలువల్లో పెరుకుపోయిన పూడికను నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది తొలగించారు. పలు ప్రాంతాల్లో కాలువల్లో పూడిక చేరి నిరుపయోగంగా పడి ఉండడానికి గుర్తించిన ఆయన తక్షణమే కాలువల పరిశుభ్రతకు ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న కాలువలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. దీంతో ఆయా సర్కిళ్ల వారీగా పారిశుధ్య పర్యవేక్షకులు ప్రత్యేక సిబ్బందితో కాలువల ప్రక్షాళనకు చర్యలు చేపట్టారు.

అక్షరాస్యత పెంచడమే ఉల్లాస్ లక్ష్యం

ప్రజాశక్తి - చీపురుపల్లి

నిరక్షరాస్యులైన మహిళలకు చదువుకున్న మహిళలు చదువు చెప్పడంతో పాటువారికి డిజిటల్ అక్షరాస్యతను ఆర్థిక అక్షరాస్యతను పెంపుదల చేయడమే ఉల్లాస్ అక్షర ఆంధ్ర ట్రైనింగ్ ప్రధాన ఉద్దేశం అని ఎంపిడిఒ ఐ.సురేష్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఇటువంటి శిక్షణ కార్యక్రమం వల్ల మహిళల్లో అక్షరాస్యత పెరుగుతుందని తద్వారా వారు అనేక కార్యక్రమాలను వినియోగించుకోవడానికి చదువు ఒక ఆయుధంగా మారుతుందని అన్నారు. జిల్లా నుంచి వచ్చిన జయరాం మాట్లాడుతూ 100 రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహించిన అనంతరం పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎస్. అప్పలనాయుడు, డిప్యూటీ ఎంపిడిఒ జి.అప్పలనాయుడు, డిజిటల్ లీటరసీ కోఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతినిస్తున్న సిఐటియు నాయకులు, ఎమ్‌డిఎం కార్మికులు

ఎండిఎం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్‌సి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, గ్యాస్ ధర కూడా పెరిగిందని తెలిపారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం కష్టంగా మారిందని చెప్పారు. బిల్లులు సకాలంలో చెల్లించక ఇబ్బందులు పడాల్సి వస్తున్నారు. రూ.10 వేలు జీతం ఇవ్వాలని, తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు అమలు చేయాలని, సకాలంలో బిల్లులు చెల్లించాలని ఎంఇఒకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ముత్యాలు, కార్మికులు రమణమ్మ, దేవుడమ్మ, పద్మ అచ్చియ్యమ్మ, గౌరి, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనాన్ని బొడ్డవర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కవులు బంకురు గోవింద నాయుడు, కోటం శెట్టి కళ్యాణి, కాకర మోనిక, నాగ మంజరి, వి.ఎస్.రాజు, గేదెల సత్యం, కొల్ల పుష్ప, కటకం పావని, కాశీ విశ్వనాథం, బాలమురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం కవులను సన్మానించారు. కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారి దామోదర శ్రీధర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - నెల్లిమర్ల

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంజెపి బిసి గురుకుల మత్స్య కార పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.కవిత తెలిపారు. ఈ నెల 21 నుంచి కర్నూలులో మూడు రోజులపాటు జరుగనున్న రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు తమ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వేదలపు జస్వంత్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జస్వంత్‌ను, ఫిజికల్ డైరెక్టర్ ఎం.రామలక్ష్మిని సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయివేటీకరణ విరమించుకోవాలి

ప్రజాశక్తి - చీపురుపల్లి

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను విరమించుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని జిల్లా వర్సిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ అన్నారు. సోమవారం పట్టణంలోని పిల్లపేట వీధిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ అనంతరం గవర్నర్‌కు నివేదించి ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్లుపైడిరాజు, మహంతి ఉమా, గడిద సురేష్, కంపపల్లి అశోక్, సతీవాడ అప్పారావు, గంట్యాడ బుజ్జి, ఇజ్జురోతు రమణ, కొత్తలగొల్ల యువత పాల్గొన్నారు.

కార్యదర్శికి ఘన నివాళి

మెరకముడిదాం : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉత్తరావల్లి కార్యదర్శి అంబటి గణపతికి ఎంపిడిఒ జి.భాస్కరరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు సోమవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

పోషకాహారం తీసుకోవాలి

గుర్ల : బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఎస్ అరుద్ర అన్నారు. సోమవారం ఆమె గుర్ల కెజిబివిలో జరిగిన బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యపై శ్రద్ధ వహించి బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ డి.జానకి, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వర విగ్రహాలకు పూజలు చేస్తున్న గొంపకృష్ణ , వెంకటరావు

వైభవంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని బానాది గ్రామంలో సోమవారం గౌరీ పరమేశ్వరుల నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను పురవీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళల కోలాటాలు, కాంగో నృత్యం, డాన్స్ బేబీ డాన్స్, రేలారే రేలా, బాల నాగమ్మ బుర్ర కథ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. భారీగా బాణసంచా కాల్చారు. టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు, తులసి దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యాన నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి భారతి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కె.రమణమూర్తి. ఐటిడిపి మండల అధ్యక్షులు సేనాపతి గణేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు

జాతీయ స్థాయి తైక్వాండోలో ప్రతిభ

ప్రజాశక్తి -బొబ్బిలి

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో బొబ్బిలి క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఒడిశా రాష్ట్రంలోని బరంపూర్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పోటీలలో బొబ్బిలి క్రీడాకారులు.. 10 బంగారు, 10 రజతం, 5 కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఎమ్మెల్యే బేబినాయన అభినందించారు. క్రీడాలపై యువత ఆసక్తి చూపాలని కోరారు. కార్యక్రమంలో కోచ్ సుధాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులతో ఎమ్మెల్యే బేబినాయన

తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత

ప్రజాశక్తి-గజపతినగరం

గజపతినగరం కోర్ట్ ఆవరణలో న్యాయమూర్తి ఎ.విజయ్ రాజ్‌కుమార్ అవగాహన కల్పించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ అత్యంత ముఖ్యమని నొక్కి చెప్పారు. ఆస్తి బదిలీ విషయంలో చట్టపరమైన అంశాలను తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్‌కుమార్ నాయుడు, న్యాయవాదులు కె.సాయిశేఖర్, వాసుదేవరావు పాల్గొన్నారు.

విజయనగరంకోట : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పిల్లలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఎ.కృష్ణ ప్రసాద్ అన్నారు. నగరంలోని పూల్‌బాగ్ కుసుమ హరనాథ్ వృద్ధాశ్రమాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు భారం కారాదని, వారే పిల్లలకు బలమని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రుల కోసం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన వయోవృద్ధుల పథకం గురించి వివరించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 151 00 కు ఫోన్ చేసి తగిన న్యాయ సహాయం పొందవచ్చునని చెప్పారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వంటగదిని డైనింగ్ హాల్, నివసిస్తున్న గదులను పరిశీలించారు. కార్యక్రమంలో హోం ఇన్చార్జ్ జగన్నాథరాజు, పారాలికల్ వాలంటీర్ రాజు, 39 మంది సీనియర్ సిటిజన్ పాల్గొన్నారు.



గజపతినగరం : వృద్ధులకు అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి రాజ్‌కుమార్

శృంగవరపుకోట : తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల ప్రథమ కర్తవ్యమని జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి అన్నారు. తల్లిదండ్రుల సంరక్షణ, వయోవృద్ధుల చట్టం-2007 అనే అంశంపై స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. సదస్సులో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల సంరక్షణ విషయంలో వారిని నిర్లక్ష్యం చేస్తే పిల్లలపై కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తరపున కూడా వృద్ధులకు వివిధ సంక్షేమ పథకాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అల్లు సత్యాజీ, జి.ప్రకాశరావు, బి.సత్యనారాయణ, ఎం.అనురాధ, బొబ్బిలి రామకృష్ణ, పి.సంతోష్ మాట్లాడారు. న్యాయవాదులు బి.త్రిమూర్తులు, జి.చిట్టిబాబు, ఆర్.సత్యనారాయణ, సి.హెచ్.ఆర్.ఎ. నాయుడు, శివ, కోర్టు సిబ్బంది కె.శ్రీనివాసరావు, పింఛనుదారుల సంఘం అధ్యక్షులు బొడ్డేటి సూర్యనారాయణ, పంచాయతీ సిబ్బంది నానిగిరి కృష్ణ పాల్గొన్నారు.

వృద్ధులతో మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణ ప్రసాద్

బొబ్బిలి : వృద్ధులను సక్రమంగా చూడకపోతే చర్యలు తీసుకుంటామని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణిరావు అన్నారు. స్థానిక కోర్టులో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, వృద్ధులను చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. తల్లిదండ్రులను చూడకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలని తహశీల్దార్ కె.శ్రీకాంత్ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుపై డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నీకల్ అసిస్టెంట్, ఆర్ఎస్‌కె సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలన్నారు. ముఖ్యంగా రైతులు రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం అమ్మకానికి తప్పనిసరిగా నమోదు, డేటా ఎంట్రీ చేయించాలని సూచించారు. ధాన్యంలో 17శాతం దాటి తేమ ఉండాలని, రైతుల నుంచి నాణ్యమైన ధాన్యం సేకరించాలని సూచించారు. ధాన్యం సేకరించే వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ ట్యాగ్ ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నీకల్ అసిస్టెంట్‌లు, ఆర్ఎస్‌కె సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లయ్ డిటి ఆర్.శంకర రావు, ఎఒ పి.శ్రీలక్ష్మి, వెలుగు ఎపిఎం ఎస్‌విడి సురేష్, విఆర్ఒలు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీకాంత్

ఉపాధ్యాయుడు సత్యారావును సత్కరిస్తున్న ఎంపి అప్పలనాయుడు

సత్యారావుకు ఎంపి సత్కారం

ప్రజాశక్తి- మెరకముడిదాం

2024 - 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మండల విద్యార్థులకు విమాన ప్రయాణం కల్పించిన గోపన్నవలస ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మరడాన సత్యారావుని ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సోమవారం కొండదాడి గ్రామంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రేరణ కలిగించి, వారిలో పోటీ తత్వాన్ని పెంచి, పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించేందుకు సత్యారావు మాస్టారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా సత్యారావు మాస్టారు మాట్లాడుతూ 2025 -26 విద్యా సంవత్సరానికి గాను నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10వ తరగతి విద్యార్థులకు విమాన ప్రయాణాన్ని కల్పిస్తానని ప్రకటించారు. దీంతో స్థానిక నాయకులు కె. త్రిమూర్తులురాజు సత్యారావు మాస్టారుకు ఉన్న ఉదార స్వభావాన్ని కొనియాడారు.

గ్రంథాలయాలతోనే విజ్ఞానం

ప్రజాశక్తి - రామభద్రపురం

గ్రంథాలయాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం. వేణుగోపాలనాయుడు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా లైబ్రేరియన్ సత్యవాణి ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాలి నాయుడు, చలపతి నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని లైబ్రరియన్ లక్ష్మి ఆధ్వర్యంలో మత్స్య కార పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. కవిత ముఖ్య అతిథిగా విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష దీపారాధన

ప్రజాశక్తి-పూసపాటిరేగ

మండలంలోని కొవ్వాడ అగ్రహారంలో సర్పంచ్ కోట్ల రఘు ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా 'లక్ష దీపారాధన మహోత్సవం జరిగింది. తొలి దీపాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెలిగించారు. కొవ్వాడలోని 700 సంవత్సరాల చరిత్ర కలిగిన మహిమాన్విత శివాలయంలో కార్తీక సోమవార సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని, కోరారు. టిడిపి, జనసేన, బిజెపికి చెందిన నాయకులు, గ్రామ సర్పంచ్ కోట్లరఘు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంవిజిఆర్‌లో ఎఫ్‌డిపి

ప్రజాశక్తి- డెంకాడ

చింతలవలస ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో పురోగతి, మోడలింగ్, ప్రయోగాత్మక విధానాలపై ఐదు రోజుల పాటు జరగనున్న ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) సోమవారం ప్రారంభమైంది. కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నాయి. ఆ కార్యక్రమాన్ని ఎన్ఐటి రూర్కెలా లోని మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్ కుమార్ ప్రస్టీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎంసి శేఖర్, దేశవ్యాప్తంగా 250 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

ఎండిఎంను పరిశీలించిన డిప్యూటీ డిఇఒ

మెరకముడిదాం :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చీపురుపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.వి రమణ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వందరోజుల 10వ తరగతి యాక్షన్ ప్లాన్ అమలుపై చర్చించారు.ఎంఇఒ ఎం.చంద్రశేఖర్, హెచ్ఎం ఎస్.తిరుపతిరావు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గల్లంతైన మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి- రేగిడి

మండలం లోని తునివాడ గ్రామ సమీపంలో నాగావళి నదిలో స్నానానికి దిగిన మత్స్యకారుడు ముంతల లక్ష్మణరావు(56) ఆదివారం సాయంత్రం గల్లంతైన విషయం తెలిసిందే. ఎస్ఐ వి.బాలకృష్ణ ఆధ్వర్యంలో అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సోమవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టగా ఖండ్యాం గ్రామం నాగావళి నదిలో అతని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని రాజాం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు లక్ష్మణరావుకు భార్యా గౌరీతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆటో, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కంటోన్మెంట్

మండలంలోని జమ్ము సమీపం కుమిలి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ తెలిపారు. డెంకాడ మండలం పెదతాడివాడ గ్రామానికి చెందిన కె.సురేష్ (30) కుమిలి వైపు బైక్ పై పెద తాడివాడకు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో, బైకు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సురేష్ కు తీవ్ర గాయాలవ్వడంతో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కెజిహెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి ఆరేళ్ల జైలు

ప్రజాశక్తి కంటోన్మెంట్

విజయనగరం 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో 2024లో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడికి ఆరేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఎస్‌టికోర్టు మెజిస్ట్రేట్ బి.అప్పలస్వామి సోమవారం తీర్పు చెప్పారు. గొల్లలపేటకు చెందిన కొయ్య కృష్ణమ్మ నగరంలోని బొగ్గులదిబ్బలో నివాసం ఉంటున్న తన కుమార్తె వద్దకు నడుచుకుంటూ వస్తుండగా కోట అమర్నాథ్ ఆమెపై రాయితో దాడి చేసి, గాయపర్చి, హత్య చేయడానికి ప్రయత్నించి ఆమె వద్ద ఉన్న డబ్బును లాక్కొన్నాడు. ఈ విషయమై విజయనగరం 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జైలు శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు. కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించారు.

స్టాపర్లను ధ్వంసం చేసిన నిందితుడికి ఆర్నెల్లు జైలు

గంట్యాడ పోలీసు స్టేషను పరిధిలో రహదారి ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన స్టాపర్లును ధ్వంసం చేసిన నిందితుడు భీమునిపట్నం మండలం గొల్ల తాళ్ళవలస గ్రామానికి చెందిన కోల వెంకట హేమంత్ కుమార్ (27)కు ఆరు మాసాల జైలుశిక్ష విధిస్తూ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పొన్నూరు బుజ్జి తీర్పు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి హెచ్చరించారు.

తమ్ముడిపై అన్న హత్యాయత్నం

ప్రజాశక్తి-బాడంగి

ఇంటి కోసం తమ్ముడిపై అన్న హత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని పెద్దపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తోటపల్లి గురుమూర్తి, తన అన్న కృష్ణకు మధ్య ఉమ్మడి ఇంటి కోసం కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఇంటిని సరిభాగం చేయడానికి తమ్ముడు ఒప్పుకోవడం లేదనే కోపంతో ఆదివారం రాత్రి గురుమూర్తిపై కృష్ణ కత్తితో తాడి చేశాడు. గాయపడిన గురుమూర్తిని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. కృష్ణపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామభద్రపురం

స్థానిక పూడివారికళ్లాల వద్ద ఆదివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బొంగు రవి (58) చికిత్స పొందుతూ పరిస్థితి సోమవారం మృతి చెందాడు. ఎఎస్ఐ అప్పారావు కథనం ప్రకారం.. సాలూరుకు చెందిన బొంగు రవి చీపురుపల్లి మండలం కొర్లాం వద్ద కోళ్లఫారంలో పని చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం స్వగ్రామానికి మోటార్ సైకిల్‌పై వస్తుండగా పూడివారి కళ్లాల వద్ద అదుపుతప్పి పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో బాడంగి సిహెచ్‌సికి, అక్కడి నుంచి విజయనగరం తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆయన మరణించాడు. రవికి భార్య గౌరి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య ఎఎన్ఎంగా పనిచేస్తున్నారు. భార్య గౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ అప్పారావు తెలిపారు.

మహారాజశ్రీ చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జ వారి కోర్టులో
O.S.No. 203/2024

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, చీపురుపల్లి రేప్రేసెంటే బై బ్రాంచ్ మేనేజర్ .....వాది
మరియు
1. M/s శ్రీ సాయినాద్ ట్రేడర్స్, rep by its ప్రోప్రిటర్, అమరా మీనాక్షి
2. అమరా మీనాక్షి w/o శ్రీ రామకోటేశ్వర రావు, నివాసము-గరివిడి, గరివిడి మండలం, విజయనగరం జిల్లా ....ప్రతి వాదులు

కోర్ట్ నోటీసు ప్రకటన

పై పేర్కొనబడిన కేసుకు సంబందించి వారి పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. మీకు అనేకమార్లు నోటీసులు జారీ కాబడిన మీరు అందుబాటులో లేరని, మీకు వ్యక్తిగతగతంగా నోటీసు ఇచ్చుటకు సాధ్యపడక పోవు నందున మీకు నోటీసు పేపర్ ద్వారా ప్రచురణ చేసి నోటీసు అందజేయుట ద్వార జర్గుచున్నది.

మీరు ఈ నోటీసు వచ్చిన తేది నుండి **19-12-2025** వాయిదా నాడు గాని వాయుద లోపు గాని కోర్ట్ లో హాజరై వాదనలు స్వయముగా గాని న్యాయవాది ద్వారాగాని సమర్పించవలెను. మీరు ఆవిధంగా కోర్ట్కు హాజరు కాకపోతే కోర్టు వారు మీరు గైరహాజరగా గుర్తించి విచారణ కోన సాగించిచూ తగిన వుత్తర్వలు మీపై జారీచేయబడును. దావా సొమ్ము రూపాయిలు. 11,44,164-38.

కోర్ట్ ఆదేశము ప్రకారము పేపరు ప్రచురణ చేయడమైనది. వాయుదా తేది: 19-12-2025

ఆర్.నాగభూషణ రావు
న్యాయవాది, చీపురుపల్లి
(సెల్:9440545618)
తేది: 17-11-2025 వాది తరపు న్యాయవాది

వేలం ప్రకటన
మహారాజశ్రీ విజయనగరం జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ వారి కోర్టులో
O.S.361/16 EP 7/2019

Between:
శ్రీ మీసాల అప్పలనాయుడు .....డిక్రీ హోల్డర్
VS
శ్రీమతి తుర్ల సన్యాసమ్మ వగైరా ....జడ్జిమెంట్ డెటార్
To
1. Smt. Turla Sanyasamma, W/o (Late) Sanyasi, Door No. 27-48, Byreddi Veedhi, Near Rama Mindram, Nellimarla Village, and Mandal, Vizianagarm District.
2. Turla Appala Narasayya S/o (Late) Sanyasi - Rest do-

పై నంబరు అమలులో డిక్రీ హోల్డరు గారు డిక్రీ బకాయి వసూలు చేయు నిమిత్తం పై నెంబరు అమలు దాఖలు చేసి యున్నారు. సదరు అమలులో కోర్టువారు ఆర్డరు ప్రకారం ఈ దిగువ తెలపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని **తే 05.12-2025దీన ఉదయం గం. 10-30 ని. నుండి సాయంకాలం 5 గం.లలోపు** పై కోర్టులో యీ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై వేలంలో పాల్గొనవలసిన వారు పైకోర్టులో పై తేదీన హాజరై వేలంలో పాల్గొనవలెను. వివరములకు DHR అడ్వకేటు గారిని గాని పై కోర్టు అమీనా గారున గాని సంప్రదించవలెను.

షెడ్యూలు : Thatched House bearing Door No. 27-48, SC.No. 4312 in S.No. 100/2 Situated in ward No. 12, Block No. 27, Near Gollaveedhi Rama Mandiram in Byreddi Street, Nellimana Village and Panchyat and Mandal, Vizianagaram District Measurements of Site, East to West 13 Feet (4.11 meters) North to South 60 feet (18.28 Meters) Total extent is 90 Sqr. Yards. Thatched house measuring East to West 13-1/2 feet (4.11 Meters) North to South 22 Feets total Extent of thatched house is 297 Sqr feet (26.73 Meters bounded is: East Poodemmathalli Saduru, South Panchayat Road, West Thatched house belongs to Turla Ramu and Appa Rao, North Panchayat Road.

Sri J.KANNAM NAIDU,
ADVOCATE, VIZIANAGARAM
Cell : 9985678737

ఫార్మాసిస్టులకు ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి- నెలిమర్ల

రానున్న కాలంలో ఫార్మసిస్టులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి అన్నారు. సోమవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో జాతీయ ఫార్మసి వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో ఫార్మసిస్టులకు ఔషధ పరిశోధన, తయారీ నాణ్యత నియంత్రణ, తదితర విభాగాల్లో పెద్ద ఎత్తున డిమాండ్ ఉందన్నారు. ఇంఛార్జి రిజిస్టర్ పిఎస్‌వి రమణారావు మాట్లాడుతూ సమాజంలో పేదలకు సేవ చేసే అవకాశం దక్కుతుందన్నారు. డీన్ శ్రావణి మాట్లాడుతూ నానో మెడిసిన్, డ్రగ్ డిస్కవరీ వంటి రంగాల్లో అవకాశాలు మరింతగా పెరగనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ డేవిడ్, శ్రీను, గౌరీ శంకరరావులతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIZIANAGARAM
I.P 16/2025

Between :
Sri Swayam Barapu Raju ....Petitioner
And :
Sri Pilla Thrimurthulu and 25 others ...Respondents

RESPONDENTS :

01. Sri Pilla Thrimurthulu, S/o.Sadhu, aged 40 years, Hindu, Private employee, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
02. Sri Pilla Ramu, S/o. Kondababu, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
03. Smt. Pilla Ramanamma, W/o. Sadhu, aged 60 years, Hindu, House hold duties, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
04. Sri Jalagadugula Appalaraju, S/o. Apparao, aged 25 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
05. Sri Jalagadugula Sanyasi, S/o. Apparao, aged 40 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
06. Sri Varadhi Nagesh, S/o. late Appayya, aged 50 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
07. Sri Varadhi Sattibabu, S/o. Appayya, aged 60 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
08. Sri Bobbili Tatababu, S/o.China Demudu, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
09. Sri Budumuri Sekhar, S/o. Suryanarayana, aged 45 years, Hindu, residing at Rangarayapuram Village, Lakkavarapukota Mandaland Post, Vizianagaram District.
10. Sri Viyyapu Naidu, S/o. Appalanaidu, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
11. Sri Kannamreddi Eswara Rao, S/o.Ram Murthy, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post,, Lakkavarapukota Mandal, Vizianagaram District.
12. Sri Bangaru Ramarao, S/c.Appayya, aged 42 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
13. Sri Jammala Raju, S/o. Chinnarao, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
14. Sri Swayamvarapu Som Baba, S/o. Simhachalam, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post,, Lakkavarapukota Mandal, Vizianagaram District.
15. Smt.Jalagadugula Kanthamma, W/o. Apparao, aged 60 years, Hindu, House hold duties, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
16. Sri Kandipalli Sanyasi, S/o. Ramu, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
17. Sri Ankabattula Appalaraju, S/o. Sanyasi Rao, aged 45 years, Hindu, residing at Kummara Veedhi, Kothavalasa village and Mandal, Vizianagaram District.
18. Sri Pilla Srinu, S/o. Demudu, aged 28 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
19. Sri Kannamreddi Sanyasi Rao, S/o. Apparao, aged 30 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
20. Sri Bathula Srinu, S/o. Yerribabu, aged 60 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
21. Sri Shaik Som Babu, S/o.Meera, aged 60 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
22. Sri Pilla Achi Babu, S/o. Ramulu, aged 50 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
23. Sri Allupurapu Bangarayya, S/o.Satyam, aged 40 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
24. Sri Bathula Sankara Rao, S/o. Veerubabu, aged 50 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
25. Sri Karri Prasad, S/o.Satya Rao, aged 45 years, Hindu, residing at Rangarayapuram Village and Post, Lakkavarapukota Mandal, Vizianagaram District.
26. Sri Kurakula Satish, S/o. Viswanadham, aged 45 years, Hindu, residing at Lakkavarapukota Village and Mandal, Vizianagaram District.

NOTICE

ఇందుమూలంగా పైన తెలిపిన ప్రతివాదులందరికీ తెలియజేయునది ఏమనగా స్వయంబరపు రాజు తండ్రి లేటు రమణ, 35సం॥, రంగరాయపురం గ్రామం మరియు పోస్ట్, లక్కవరపుకోట మండలం, విజయనగరం జిల్లా. మరియు తమకున్న అప్పులు చెల్లించలేని శక్తి లేదని తీర్పుచేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు విజయనగరంలో I.P 16/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 10-12-2025దిన ఉదయం గం॥ 10-30 ని॥ల**కు పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

//By Order of the Honourable Court//

పి.ధనంజయరావు
బలగ ధరణి
అడ్వకేట్స్, విజయనగరం,
సెల్ :9440711430, 9652090598